# ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన                                                                 ది.31.07.2022

## నగరంలో ముఖ్యప్రదేశాలలో విస్తృతంగా ఫుట్ పెట్రోలింగ్, అవగాహన కార్యక్రమం మరియు వాహన తనిఖీలు.

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఆయా లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు వివిధ అసాంఘిక కార్యకలాపాల నివారణకు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించు వ్యక్తులపై మరియు చెడు నడత కలిగిన వ్యక్తులపై నిఘా కోసం ఫుట్ పెట్రోలింగ్ మరియు అక్రమ రవాణా నివారణకు వాహన తనిఖీలను నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ది.31.07.22వ తేదీన ఎన్.టి.ఆర్.జిల్లా లోని అన్ని ముఖ్య ప్రదేశాలు, రైల్వే ట్రాక్ చుట్టుపక్కల ఏరియాలలో, సమస్యాత్మక మరియు నిర్మానుష్య ప్రదేశాలలో ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు, ఏ.ఆర్.సిబ్బందితో కలిసి ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా నివారించడానికి విస్తృతంగా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రమంలో ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగేవిధంగా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని తొలగించడం జరిగింది. ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించు ప్రదేశాలలో చెడునడత కలిగిన వ్యక్తుల సమాచారం సేకరించడం మరియు అనుమానితులను అదుపులోనికి తీసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది.

అదేవిధంగా కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వి.జి.చౌక్ ఏరియాలో కొత్తపేట పోలీస్ అధికారులు, ఎస్.ఈ.బి. మరియు ఏ,ఆర్ సిబ్బంది తో కలిసి "డ్రగ్స్ బారినపడకు నీ జీవిత భవిష్యతును పాడు చేసుకోకు" అనే నినాదంతో మత్తుపధర్ధాలు తెసుకోవడం వలన కలుగు నష్టాల పై అవగాహనా కార్యక్రమం చేసినారు.

ఈ సందర్భంగా నగరంలో వివిధ ప్రదేశాలలో

- ☐ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై 20 కేసులు

- ☐ న్యూసెన్స్ చేయు వ్యక్తులపై 54 కేసులు

- ☐ విస్సన్నపేట పోలీస్ స్టేషన్ పరిదిలో వేమిరెడ్డిపల్లి గ్రామా శివారులో ఎస్.ఐ.గారు వారి సిబ్బంది తో కలిసి కోడిపందాలు ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోనికి వారి వద్ద నుండి ఎనిమిది మోటారు సైకిల్స్, ఒక కోడి మరియు రూ.2,510/- నగదును స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

- ☐ సురయిపాలెం మరియు రెడ్డి గూడెం గ్రామాలలో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.16,960/- నగదును స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

- ☐ ఎస్.ఈ.బి. పోలీస్ వారు వివిధ ప్రదేశాలలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని మొత్తం 35 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరిగింది.

★★★